**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది. 31.10.2021.**

## జాతీయ సమైక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు

దేశ సమైక్యతను మరియు సమగ్రతను చాటిచెప్పిన స్వాతంత్ర్య సమరయోధుడు, ఉక్కుమనిషి, దేశ ఐక్యతా వాది మరియు భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని ది. 31. 10. 2021వ తేదీన జాతీయ సమైక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి. శ్రీనివాసులు, ఐ. పి. ఎస్., గారు.

ఈ సందర్భంగా భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి అయిన శ్రీ సర్దార్ వల్లభాయ్‌పటేల్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ రోజున జాతీయ సమైక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా దేశ సమైక్యతను గుర్తు చేస్తూ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో విజయవాడ నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో జాతీయ సమైక్యతా రన్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చితే మన భారత దేశానికి ఒక ప్రత్యేకత ఉందని, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరొందిన దేశం భారత దేశమని, మన భారత దేశంలో వివిధ భాషలు, జాతులు, మతాలు, కులాలు మరియు సంస్కృతుల కలయికతో కూడుకున్న దేశం కావున, దేశ ఐక్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరికి బాధ్యత ఉందని పోలీస్ కమీషనర్ గారు అన్నారు.

అనంతరం దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి అంకితమవుతామని, అంతేకాక ఈ సందేశాన్ని తోటివారిలో విస్తరింపచేయడానికి గట్టిగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేస్తూ, దేశ అంతర్గత భద్రతను పటిష్టపరచడానికి స్వీయ తోడ్పాటునందిస్తామని తీర్మానం చేస్తున్నామని పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ప్రతిజ్ఞను చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి డి.మేరీ ప్రశాంతి, స్పెషల్ బ్రాంచ్ ఏ.డి.సి.పి. శ్రీ సి. హెచ్. లక్ష్మీపతి, స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి. శ్రీ సి. హెచ్. రవికాంత్, ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్. ఐలు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --